క్లుప్తంగా

చెక్కుల అందజేత



ఏటూరునాగారం: ఐలాపురం గ్రామానికి చెందిన మల్లెల లక్ష్మయ్య కుమారుడు గంగాధర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో తక్షణ సాయం కింద ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ కింద రూ.25వేల చెక్కును గురువారం మండల కేంద్రంలో బాధిత కుటుంబానికి ఐటీడీఏ పీఓ అంకిత్ అందజేశారు. అలాగే తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన గిరిజన కబడ్డీ క్రీడాకారుడు దేవిదాస్ దేశం తరఫున అనే నేపాల్ లో జరిగే ఇంటర్నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరవుతున్న క్రమంలో ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ఐటీడీఏ పీఓ అంకిత్ రూ.20వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్‌ఓ రాజ్‌కుమార్, తుడుందెబ్బ నాయకుడు పులిశె బాలకృష్ణ పాల్గొన్నారు.

అభినందన



మంగపేట: మండలంలోని కమలాపురం డిష్ ఆపరేటర్ తాటికొండ మాధవచారి, హరిప్రియ కుమారుడు సాయి శశాంక్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో సుంకర రంగ రామకృష్ణ(రఘు) ఆధ్వర్యంలో గ్రామస్తులు అభినందనలు తెలిపుతూ గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి బజన బృందం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం



వెంకటపురం(కె): మండలంలోని వీరభద్రారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ అవార్డు రావడంతో కార్యదర్శిని వెల్విజన్ సిబ్బంది సన్మానించారు. కొండగొర్ల సంజీవరావు వీరభద్రారం గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా గ్రామంలో ఉత్తమ సేవలు చేయడంతో గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ అవార్డు అంజేసింది. దీంతో వెల్విజన్ ఆధ్వర్యంలో సన్మానించినట్లు కుమ్మరి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండగొర్ల రాజేష్, జనగం కేశ్వరావు,ప్రేమ కుమారి పాల్గొన్నారు.

మీనయ్యకు..



ఏటూరునాగారం: కొండాయిలో 40 మంది విద్యార్థులు వరద భారిన పడకుండా కాపాడినందుకు సీఎం చేతుల మీదుగా అవార్డు పొందిన కొండాయి హెడ్మాస్టర్ పాయం మీనయ్యను గురువారం హనుమకొండలోని యూత్ ట్రెనింగ్ సెంటర్‌లో టీఎస్‌టీడబ్ల్యూటీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూటీయూ గౌరవ అధ్యక్షుడు పాడెం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. మీనయ్యను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీరాములు, తదితర నాయకులున్నారు.

ఆర్థిక సాయం



వాజేడు: మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన గొడిసెల సురేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో బాధితుడికి చిన్నానాటి స్నేహితులు గురువారం అండగా నిలిచారు. రూ.15,000 నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఎలాంటి అవసరం వచ్చినా ఆదుకుంటామని భరోసాను కల్పించారు.

కొనసాగుతున్న దీక్షలు

భూపాలపల్లి అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఎన్‌ఎంలు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వేర్వురుగా దీక్షలు చేపడుతున్నారు. దీక్షలకు 7200 తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సభ్యులు వెంకటేష్, విష్ణు, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్



ఎస్ఎస్ తాడ్వాయి: ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



మంగపేటలో..

ఎస్ఎస్‌తాడ్వాయి: హామీలను అమలు చేయకుండా సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ మండల ఇన్‌చార్జ్ ఉత్తమ్‌కుమార్ ఆరోపించారు. మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉప ఎన్నికల ముందు గిరిజనబంధు ఇస్తామని వాగ్దానం చేసిన కేసీఆర్ ఎన్నికల తర్వాత మరిచిపోయారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నిలు సమీపించడంతో ప్రజలను మోసం చేసేందుకు గృహలక్ష్మి పథకం లాంటివి ప్రవేశపెడుతున్నారన్నారు. కేసీఆర్‌ను ప్రజలు నమ్మరని, రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చందా మహేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంత రెడ్డి, నాయకులు భర్తపురం నరేష్, ఆలకుంట చిన్న, నెల్లటూరి అనిల్, ప్రకాశ్ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్

మంగపేట: ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించాడని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు లొడె శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో తాటి కృష్ణ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండంతో గృహలక్ష్మి, రేషన్ కార్డులు, బీసీబంధు అంటు ఎన్నికల తాయిలాలు ప్రకటిస్తునట్లు వాపోయారు. ప్రజలు ఎన్నికల జిమ్మిక్కులను గమణించి రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా నాయకులు గూడబోయిన సురేష్, రఘు, రాజు, రాంబాబు, రతన్‌సింగ్, సమ్మయ్య, రామకృష్ణ, సాంభయ్య, రవి, చంటి, మల్లయ్య, సునీల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న రేంజ్ అధికారి నరేందర్

ఏటూరునాగారం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి, డీఆర్‌ఓ నరేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ క్రీడా మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి.వెంకటేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ ఈవెంట్స్‌లను నిర్వహించారు. ఈ క్రీడలను నరేందర్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో చురుకుదనం ఏర్పడుతుందన్నారు. అనంతరం కోచ్ కుమారస్వామి మాట్లాడుతూ.. ఈ పోటీలు అండర్ 14, 16, 18, 20 మెన్, ఉమెన్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వావిలాల ఎల్లయ్య, బ్లడ్ డోనర్స్ సభ్యుడు వహీద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రమేష్, శ్యామలత, వెంకటేష్, శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు



వాజేడు: క్షయ వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేసి విక్టరీ సింబల్ చూపిస్తున్న సిబ్బంది, ప్రజలు

వాజేడు: మండల పరిధిలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహించారు. జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి పోరిక రవీందర్ ఆదేశాల మేరకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న సతీష్ కుమార్

వెంకటపురం(కె): బీజేపీని బూత్‌లెవల్ బలోపేతం చేయాలని ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్ అన్నారు. మండల పరిధిలోని వీరా భద్రారంలో పార్టీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన మోర్చా రాష్ట్ర సతీష్ హాజరై మాట్లాడారు. పార్టీకి బూత్ కమిటీలు పట్టుకొమ్మ లాంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామెల్ల శాకర్,సురేష్,అప్పాల రవి,వెంకటేష్, నాగరాజు, నరేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికే పోటీలు



నియామకపత్రం అందిస్తున్న సురేందర్

ఏటూరునాగారం: నేటి జీవితంలో చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని ఎంఈఓ సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) 2023–24 క్రీడా పోటీలను నిర్వహించేందుకు పీడీలు, పీఈటీల, ఎంఈఓ సమక్షంలో మండల కార్యదర్శిగా చింత రమేశ్‌ను నియామించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఎస్‌జీఎఫ్‌ఐ 1954లో స్థాపించబడిందన్నారు. పాఠశాలల నుంచి బాల బాలికలకు ఆటల పోటీలను నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభవను వెలికితీసేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, శ్యామలత, అవంతిక, వెంకటేష్, కుమారస్వామి, స్వరూప, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

అర్హుల గుర్తింపునకు సర్వే



సర్వే చేస్తున్న లక్ష్మీనారాయణ, దయాకర్

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని 16 వార్డుల్లోని ప్రజలు గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చసుకోగా అర్హుల గుర్తింపు కోసం గ్రామ పంచాయతీ అధికారులు సర్వేను ప్రారంభించారు. గ్రామంలో సుమారు 14 వందల దరఖాస్తుల వరకు వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. వార్డుల వారిగా సర్వేలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రవీందర్, సిబ్బంది లక్ష్మీ నారాయణ, దయాకర్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాజేడు: తనిఖీ చేస్తున్న పోలీసులు



కన్నాయిగూడెంలో..

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై పోలీసులు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. 163 నంబర్ జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి సోదాలు చేశారు. ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అనుమానితులు, కొత్తవారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం వద్ద ప్రధాన రహదారిపై ఎస్సై రామకృష్ణ గురువారం వాహనాలను తనిఖీ చేశారు. అనుమానితులను వాహనాల్లో తరలించొద్దని సూచించారు. సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ స్టౌల పంపిణీ



గ్యాస్‌స్టౌ అందజేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: కొండాయి వరద బాధితులకు హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కామర్స్ ద్వాదశ జ్యోతిర్లింగా ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ ద్వారా గురువారం 180 మందికి గ్యాస్‌స్టౌవ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, పంచాయతీ కార్యదర్శి సతీష్, సంస్థ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కటకం శికుమార్, కోశాధికారి లింగ ప్రకాశ్, ఐపీపీ మ్యాడం దయాకర్, ఉపాధ్యక్షులు రేపాల వెంకటేశ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి కొక్కొండ సత్యం, చింతల్ ఘాట్ శ్రీరామ్, పీఆర్‌ఓ శ్రీనివాస్, కూర రఘువీర్, సిద్ధం శెట్టి వైకుంఠం, శ్రీనివాస్, లక్ష్మణరావు, కృష్ణమూర్తి, గౌరిశంకర్, సత్యనారాయణ, మాధవ్, సతీష్, రమేష్, ప్రభాకర్, గుంత రమేష్ పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల: వెంకట్రావుపల్లి గ్రామ శివారులోని ఇసుక రీచ్‌లపై వేలం పాట వేసి వచ్చిన డబ్బులతో వరద బాధితులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వెంకట్రావుపల్లె గ్రామంలో పల్లెనిద్రలో భాగంగా వెంకట్రావుపల్లి, బూర్నపల్లి గ్రామ శివారులలో అక్రమంగా 50 ఎకరాలలో ఇసుక డంపులను నిల్వ చేయగా వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ పేద ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇసుక క్వారీని రద్దు చేసి వేలం పాట వేసి వచ్చే నిధులు చలివాగు, మానేరు వాగు పరివాహక ప్రాంతాల్లో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్, వీరేశం, కొమురయ్య, సదానందం, రాజమౌళి, కిరణ్, మొగిలి, సదయ్య, ,సాంబయ్య మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: బ్రేన్ ట్యూమర్‌తో చికిత్స పొందుతున్న ఐలాపూర్ సర్పంచ్ మల్లెల రాజేశ్వరి భర్త గంగాధర్‌ను మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. గంగాధర్‌కు బ్రేన్ ట్యూమర్ రావడంతో హనుమకొండలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నాయకులు జిల్లా రైతు బంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్యతో కలిసి పరామర్శించారు. కావిరి చిన్నికృష్ణ, మేడారం ట్రస్టుబోర్డు చైర్మన్ పాడెం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధక శక్తి



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ శిరీష

వెంకటాపురం(కె): తల్లిపాలతోనే పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ శిరీష అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెర్ప్ వీఓఏల సమావేశంలో శిరీష మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతోపాటు అంగన్‌వాడీకేంద్రంలో ఇచ్చే బాలామృతం ఇవ్వాలని కోరారు. తల్లిబిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ముత్తమ్మ, ఏపీఎం కరుణాకర్, సీసీ సమ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, చంద్రకళ, పోషణ అభియాన్ స్టాఫ్ విజేందర్, టీచర్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన



ఎస్ఎస్ తాడ్వాయి: కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ చేస్తున్న సిబ్బంది

ఎస్ఎస్‌తాడ్వాయి: కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాటాపూర్ వైద్యాధికారి రంజిత్ అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం రెండోవ రోజు కాటాపూర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికైనా శరీరంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిపై తాకినప్పుడు నొప్పి తెలియపోతే ఆస్పత్రికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్ష చేసుకోవాలన్నారు. కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. లక్షణాలు కనిపించిన ప్రతి ఒక్కరూ సకాలంలో చికిత్స చేయించుకుంటే సులువుగా బయట పడొచ్చన్నారు. వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ సంజీవరావు, సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, హెచ్ఈఓ సమ్మయ్య, ఆశవర్కర్ కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు



లంబాడితండాలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న సిబ్బంది



రాంనగర్‌లో దోమల నివారణ మందు పిచికారీ..



చిన్న వెంకటాపురంలో ట్యాంక్‌లో క్లోరినేషన్..

ఏటూరునాగారం: మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సఫాయి సిబ్బంది పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. రోడ్లపై ఉన్న చెత్తాచెదారం, బురద గుంటల్లో ఆయిల్ బాల్స్, వ్యర్థపు నీటిలో దోమల నివారణ మందు, ట్యాంక్‌లో క్లోరినేషన్ పనులను చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల వద్ద బ్లీచింగ్ చల్లించారు. వర్షాకాలం కావడంతో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు సంయుక్తంగా ఈ పనులను చేయిస్తున్నారు. అంతే కాకుండా దోమల తెరలను వినియోగించాలని, శుభ్రమైన నీటిని తాగాలని సూచనలు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి నిఖిల్‌కుమార్

మంగపేట: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ సూచించారు. మండలంలోని దోమెడలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలువురి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు.ప్రధానంగా దోమ కాటుతో జ్వరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వినియోగించాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరాన్ని నిర్వహించి 53 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎదిరలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వెంకటపురం(కె): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బాహశ్రీ అన్నారు. మండల పరిధిలోని ఎదిరలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 34 మందికి పరీక్షలు చేసినట్లు తెలిపారు. అనంతరం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.